ఆలయాల అభివృద్ధికి కృషి

● రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్

శివలింగానికి పూజలు చేసిన అనంతరం స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్

చిన్నగోల్కొండ గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, సర్పంచ్ పద్మావతిఅనంతరెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 8: ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్‌లోని నర్సాబాయికుంటలో ఇటీవల శివ లింగం బయటపడింది. దీంతో స్థానికులు షెడ్ నిర్మించి శివలింగానికి పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం ఇరిగేషన్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా గుడి నిర్మించి లింగ ప్రతిష్ఠ చేయాలని స్థానికులు ఎమ్మెల్యేకు విన్నవించగా సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ప్రేమ్‌గౌడ్, ఇరిగేషన్ అధికారులు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సొంతడబ్బులతో అభివృద్ధి చేయడం అభినందనీయం

శంషాబాద్ రూరల్ : సొంత డబ్బులతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. సోమవారం శంషాబాద్ మండలంలోని చిన్నగోల్కొండ గ్రామంలో సర్పంచ్ గుర్రం పద్మావతిఅనంతరెడ్డి దంపతులు వారి సొంత డబ్బులతో గ్రామంలో రూ.30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ దంపతులను ఎమ్మెల్యే అభినందించారు. ఎంపీపీ జయమ్మ, జడ్పీటీసీ తన్విరాజు, వైస్ ఎంపీపీ నీలం మోహన్, మండల పార్టీ అధ్యక్షుడు కే. చంద్రారెడ్డి, సర్పంచ్ సతీశ్‌యాదవ్,సహకార సంఘం డైరెక్టర్ అనంతరెడ్డి, ఉప సర్పంచ్ భిక్ష పతియాదవ్, నాయకులు రాజుముదిరాజ్, మోహన్‌నాయక్, మోహన్‌రావు, శ్రీనివాస్, శ్రీకాంత్‌గౌడ్, నాయక్, కర్ణాకర్‌రెడ్డి, విక్రం రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు జంగయ్యగౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



పుట్‌పాత్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

పుట్‌పాత్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

ఎర్రగడ్డ, జనవరి 8: ఎర్రగడ్డ డివిజన్ డాన్‌బాస్కో సమీపంలో రూ. 30 లక్షలతో నిర్మించనున్న పుట్‌పాత్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రధాన మార్గాలతో పాటు అంతర్గత రోడ్ల పొడవునా పుట్‌పాత్ నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇప్పటికే పీఆర్ నగర్, మీటర్ ఫ్యాక్టరీ, కల్పతరు, జనప్రియ మార్గంలో రోడ్డు విస్తరణ.. సుందరీకరణ పనుల కోసం సంబంధిత అధికారులు పరిశీలించారని తెలిపారు. కార్యక్రమంలో బల్దియా ఏఈ అవినాశ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శేఖర్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు డి.సంజీవ, జావిద్, మల్లేశ్, అజీమ్, అజర్, సంతోశ్‌గౌడ్, శ్రీకాంత్, యాదగిరి, నర్సింహరావు, రాంచందర్, బాలకృష్ణ, తరుణ్, శివరాజు, బాలు, నాను, ధారాసింగ్, కల్యాణి, రజియా, సక్కుబాయి, రజియా తదితరులు పాల్గొన్నారు.

చిన్నజీయర్ స్వామిని కలిసిన మాజీ గవర్నర్ దంపతులు

శంషాబాద్ రూరల్, జనవరి 8: శంషాబాద్ మండలం ముచ్చింతల్ గ్రామ పరిధిలోని సమతమూర్తి స్ఫూర్తి కేంద్రాన్ని రాష్ట్ర మాజీ గవర్నర్ ఈఎస్ ఎల్ నరసింహన్ దంపతులు సోమవారం సందర్శించారు. అనంతరం చిన్నజీయర్ స్వామిని కలిసి ఆశీర్వాదం స్వీకరించారు.

జూబ్లీహిల్స్‌లో 3,89,122 మంది ఓటర్లు

జూబ్లీహిల్స్, జనవరి 8: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఓటరు ముసాయిదా జాబితాను సోమవారం అధికారులు విడుదల చేశారు. తాజా జాబితా ప్రకారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 3,89,122 మంది ఓటర్లున్నారు. ఇందులో 2,04,037 మంది పురుషులు, 1,85,065 మంది మహిళలు, 20 మంది థర్డ్ జెండర్ ఓటర్లున్నారు. ఈ మేరకు ముసాయిదా ఓటరు జాబితాను జూబ్లీహిల్స్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్ సేవా ఎస్లావత్ యూసుఫ్‌గూడ సర్కిల్ కార్యాలయంలోని నోటీస్ బోర్డులో ప్రదర్శించారు. ముసాయిదా ఓటరు జాబితాలో సవరణలకు ఈనెల 20,21 తేదీల్లో పోలింగ్ స్టేషన్లలో స్పెషల్ క్యాంప్‌లు నిర్వహించనున్నట్లు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్ సేవా ఎస్లావత్ తెలిపారు. అభ్యంతరాల స్వీకరణ.. సవరణల అనంతరం తుది ఓటరు జాబితా ఫిబ్రవరి 8 న విడుదల కానుంది.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

ఎర్రగడ్డ, జనవరి 8: ఫీడర్ల పరిధిలో నిర్వహణ పనుల కారణంగా మంగళవారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కల్యాణ్‌నగర్ వెంకర్-3 పార్కు పరిసరాలు, సారథినగర్ కోఆపరేటివ్, ఎరుకల బస్తీ, మెజెస్టిక్ మాన్షన్, జాగృతి అపార్ట్‌మెంట్ పరిసరాలకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సైట్-3 నూర్ మసీదు ఏరియా, జ్యోతినగర్, సునీల్‌నగర్, నాట్కో ప్రభుత్వ పాఠశాల పరిసరాలు, హైటెక్ హోటల్ ఏరియా, జయవంతినగర్, పెద్దమ్మనగర్, అన్నానగర్, లంబాడీ బస్తీ, ఎన్ఆర్ఆర్ పురం సైట్-3,పద్మావతినగర్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

కమ్మరి కృష్ణకు ఘన నివాళి

కమ్మరి కృష్ణ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఖైరతాబాద్, జనవరి 8 : దివంగత ప్రజా నేత కమ్మరి కృష్ణ వర్ధంతి సందర్భంగా ఖైరతాబాద్‌లో ఆయన విగ్రహానికి జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి కమ్మరి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సైఫాబాద్ ఏసీపీ సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం 30మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం వెయ్యి మందికి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వినయ్, మహేందర్ బాబు, మహేశ్ యాదవ్, ప్రవీణ్, రాములు, గంగాధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంపీ, కమ్యూనిటీ పారామెడిక్స్, అనుభవ వైద్యుల సంఘం వార్షికోత్సవ సభలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, సంఘం చైర్మన్ చొప్పరి శంకర్ ముదిరాజ్, గౌరవాధ్యక్షుడు రౌతు కనకయ్యతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. -ఖైరతాబాద్. జనవరి 8

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ దేదీప్యరావు

వెంగళరావునగర్, జనవరి 8: వివిధ శాఖల మధ్య అధికారులు సమన్వయంతో పనిచేయాలని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యరావు సూచించారు. సోమవారం యూసుఫ్‌గూడ సర్కిల్ కార్యాలయంలో వాటర్ వర్క్స్,జీహెచ్ఎంసీ అధికారులతో ఆమె సమావేశమయ్యారు. తాగునీటి పైప్‌లైన్,మురుగునీటి లైన్ పనులను బల్దియా అధికారులతో చర్చించి త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం రోడ్లపై గుంతలు పూడ్చాలని సూచించారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ సూర్య, జీహెచ్ఎంసీ ఈఈ రాజ్‌కుమార్, డీఈ రామచంద్రరాజు, తదితరులు పాల్గొన్నారు.

మహిళ లపై దాడులను అరికట్టాలి

హిమాయత్‌నగర్, జనవరి 8: దేశ వ్యాప్తంగా మహిళలు, యువతులపై జరిగే దాడులు, వేధింపులను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ ప్రేమ్‌పావని కోరారు. సోమవారం హిమాయత్‌నగర్‌లోని ఫోరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం అయ్యేందుకు మరింత చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందన్నారు. చట్ట సభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలని అన్నారు.

మాదాపూర్ డీసీపీగా వినీత్ బాధ్యతల స్వీకరణ

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మాదాపూర్ జోన్ డీసీపీగా ఐపీఎస్ అధికారి డాక్టర్ జి. వినీత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జోన్ ఏడీసీపీ నంద్యాల నర్సింహారెడ్డి, ఏసీపీలు, సీఐలు నూతన డీసీపీ వినీత్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. - మియాపూర్, జనవరి 8

అయ్యప్పస్వామి ఆలయ మెట్ల నిర్మాణానికి విరాళం

దుండిగల్, జనవరి 8: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీనివాసనగర్ కాలనీలోని అయ్యప్పస్వామి ఆలయం పదునెట్టాంబడి 18 పంచలోహ మెట్ల నిర్మాణానికి కాలనీకి చెందిన అనుమోలు శ్రీనివాస్‌రావు రూ. లక్ష విరాళం అందజేశారు. ఇందుకు సంబంధించిన నగదును సోమవారం ఆలయప్రాంగణంలో నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, ఆలయ ప్రధానార్చకులు నాగార్జున ఆచార్యులకు అందజేశారు. అనంతరం ఆలయకమిటీ ప్రతినిధులు అనుమోలు శ్రీనివాస్‌రావును ఘనంగా సత్కరించారు. సహకారం అందించడంపై కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డీసీ రవికుమార్

19వ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తు స్వీకరిస్తున్న డీసీ సేవా ఎస్లావత్

బండ్లగూడ,జనవరి 8: రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రజావాణిలో ప్రజల నుంచి మొత్తం నాలుగు ఫిర్యాదులు అందినట్లు ఆయన తెలిపారు.

యూసుఫ్‌గూడ సర్కిల్‌లో...

జూబ్లీహిల్స్: యూసుఫ్‌గూడ జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఒకే ఒక్క దరఖాస్తు వచ్చినట్లు డిప్యూటీ కమిషనర్ సేవా ఎస్లావత్ తెలిపారు. కార్యక్రమంలో ఏఈఆర్ఓ కమల్, ఈఈ రాజ్‌కుమార్, డిప్యూటీ ఈఈ రామచంద్రరాజు పాల్గొన్నారు.

ఖైరతాబాద్ జోనల్ కార్యాలయంలో..

ఖైరతాబాద్: ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్ దోత్రే పలువురి నుంచి దరఖాస్తులను తీసుకున్నారు. జూబ్లీహిల్స్ సర్కిల్ పరిధిలో మొత్తం ఏడు, ఖైరతాబాద్ సర్కిల్‌లో ఒక అక్రమ నిర్మాణంపై విజ్ఞప్తులు అందజేయగా, ఆస్తి పన్నుల్లో జీరో బిల్లు చూపించిన మరో వ్యక్తి ఫిర్యాదు చేశారు.

ఖైరతాబాద్ జోనల్ కార్యాలయంలో విజ్ఞప్తులను పరిశీలిస్తున్న జెడ్సీ వెంకటేశ్ దోత్రే

స్నేహితుడి బైక్‌తో ఉడాయించిన వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్,జనవరి 8: స్నేహితుడి వద్ద నుంచి బైక్ తీసుకుని ఉడాయించిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నం 12లోని శ్రీరాంనగర్‌లో నివాసం ఉంటున్న జే.రాకేశ్ ఓ ప్రైవేటు దవాఖానలో పనిచేస్తుంటాడు. మూడు నెలల క్రితం చిన్న చింతకుంట మండలానికి చెందిన రాజేశ్ అనే స్నేహితుడు నగరానికి వచ్చాడు. మూడు రోజులు హైదరాబాద్‌లో తిరిగే పని ఉందని చెప్పి రాకేశ్‌కు చెందిన బైక్‌ను తీసుకుని వెళ్లిన రాజేశ్ వారాలు గడిచినా బైక్ తిరిగి ఇవ్వలేదు. ఏదో ఒక సాకు చెబుతూ కాలయాపన చేయడంతోపాటు బైక్ వేరేవాళ్లకు ఇచ్చానంటూ ఇటీవల ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. దీంతో తనను మోసం చేసిన రాజేశ్‌పై చర్యలు తీసుకోవాలంటూ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జువెల్లరీ షోరూంలో చోరీ

ఖైరతాబాద్, జనవరి 8 : సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కండ్లు కప్పి ఓ జువెల్లరీ షోరూంలో గుర్తుతెలియని ఇద్దరు మహిళలు దొంగతనానికి పాల్పడ్డారు. పోలీసుల కథనం ప్రకారం .. పంజాగుట్టలోని లలితా జువెల్లర్స్‌లో రోజు వారి నగల లెక్కింపులో 58 గ్రాముల నాలుగు బంగారు గాజులు కనిపించలేదు. దీంతో సీసీ ఫుటేజీలను పరిశీలించగా, గుర్తు తెలియని ఇద్దరు మహిళలు సేల్స్ ఎగ్జిక్యూటీవ్‌ను ఏమారుపాటుకు గురిచేసి ఈ దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు. షోరూం మేనేజర్ ఎం. ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డ్రైనేజీ పనుల పరిశీలన

శేరిలింగంపల్లి డివిజన్ గోపీనగర్, నెహ్రూనగర్‌లో నూతనంగా చేపడుతున్న డ్రైనేజీ పనులను కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ సోమవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వాటర్ మేనేజర్ అభిషేక్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజుయాదవ్, రాజేశ్వరమ్మ, పర్వీన్ బేగం, గోపాల్, పద్మారావు, రవీందర్, లక్ష్మణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

- మియాపూర్, జనవరి 8

భవిష్యత్‌లో డ్రోన్‌తోనే సాగు

డ్రోన్ పనితీరుపై శిక్షణ ఇస్తున్న అధికారులు

వ్యవసాయ యూనివర్సిటీ, జనవరి 8: రాజేంద్రనగర్ పరిధిలోని కొండాలక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలలో పవన్ ఏవిసేషన్ సంస్థ ఆధ్వర్యంలో డ్రోన్ టెక్నాలజీ, వాటి ఉపయోగాలపై సోమవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణను కళాశాల అసోసియేట్ డీన్ డా. ప్రశాంత్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యవసాయంలో భవిష్యత్ అంతా డ్రోన్‌తోనే క్రిమిసంహారక మందుల పిచికారి ఉంటుందన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డా. ప్రశాంత్ , ఎన్ఎస్ఎస్ అధికారి సంతోషిని, డా. కళాధర్‌బాబు, అశ్వినికుమార్, డాక్టర్ జే. శ్రీనివాస్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

రాములోరి అక్షింతలు పంపిణీ

హైదర్షాకోటలోని ఫోర్ట్‌వ్యూ అపార్టుమెంట్‌లో అయోధ్య రాముడి అక్షింతలను సోమవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నవీన్‌భరత్, వేణుగోపాల్,రమణమూర్తి, వినయ్, కేఎస్ మూర్తి, ప్రశాంత్, అజయ్, త్రిపాఠి నాయక్, అనిల్, రేణు, సోని, ముమ్మటి,ధీరజారెడ్డి, స్నేహ పాండ్య, తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్లు రద్దు చేయాలి

నార్సింగి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

మణికొండ, జనవరి 8: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్ 106, 1.2ను రద్దు చేయాలని సీఐటీయూ గండిపేట మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. గండిపేట మండలంలోని నార్సింగి మున్సిపాలిటీ మంచిరేవుల చౌరస్తా వద్ద నిరసన చేపట్టి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా ప్రతి డ్రైవర్‌కు అన్యాయం జరుగుతుందన్నారు. పార్లమెంట్‌లో ఈ చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ ఎంపీలు అందరూ పోరాడాలన్నారు. తెలంగాణలో ఆటో డ్రైవర్లందరికీ నెలకు రూ.15 వేల భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆటో ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు శ్రీకాంత్, సతీశ్, సాయి,నాగేందర్, ఇంతియాస్, రామ్, సుధాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే మహిళా టోర్నీకి ఓయూ జట్టు

హైదరాబాద్, ఆట ప్రతినిధి: భోపాల్ (మధ్యప్రదేశ్) వేదికగా జరుగనున్న జోనల్ స్థాయి టోర్నీ కోసం సోమవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) జట్టును ఎంపిక చేశారు. ఆర్య సమాజ్‌లోని రాజేశ్వరి చౌహాన్ కరాటే క్లబ్‌లో నిర్వహించిన సెలెక్షన్స్‌లో ఏడుగురు మహిళా ప్లేయర్లను ఎంపిక చేసినట్లు ఓయూ ఫిజికల్ డైరెక్టర్, నిర్వాహక కార్యదర్శి దీపిక పేర్కొన్నారు. వీరంతా భోపాల్‌లో జరిగే టోర్నీలో ఓయూ తరపున ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

జోనల్ స్థాయి టోర్నీకి ఎంపికైన మహిళా క్రీడాకారులు

18నుంచి టీ20 క్రికెట్ టోర్నీ

టోర్నీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ వీ. హనుమంతరావు

హైదరాబాద్, ఆట ప్రతినిధి: హైదరాబాద్ వేదికగా ఈ నెల 18 నుంచి 43వ ఆల్ ఇండియా రాజీవ్‌గాంధీ టీ20 క్రికెట్ టోర్నీ మొదలుకాబోతున్నది. ఇందుకు సంబంధించిన టోర్నీ పోస్టర్‌ను మాజీ ఎంపీ వీ హనుమంతరావు సోమవారం ఆవిష్కరించారు. అంబర్‌పేట వాటర్ వర్క్స్ మైదానంలో హైదరాబాద్, శ్రీలంక జట మధ్య తొలి మ్యాచ్ జరుగనున్నది.

కూకట్‌పల్లి డిపోలో వనభోజనాలు

బాలానగర్, జనవరి 8 : కూకట్‌పల్లి డిపోలో వనభోజన కార్యక్రమం ఘనంగా జరిగింది. సోమవారం డిపో ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో డిపోకు చెందిన ఉద్యోగులందరూ హాజరయ్యారు. ఈ వనభోజన కార్యక్రమంలో ఉద్యోగులందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

గడపగడపకు అయోధ్య రాముడి అక్షింతలు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 8 : గడపగడపకు అయోధ్య రాముడి అక్షింతలను పంపిణీ చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలంగాణ హిందూ సేవా సమితి అధ్యక్షుడు కట్టా నరసింగరావు అన్నారు. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో ఇంటింటికీ తిరుగుతూ అయోధ్య రాముడి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కనకదుర్గ ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ, మహేశ్, శంకర్, వెంకట్రావ్, శోభ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతా..

బృందావన్ కాలనీలో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ శ్రీకాంత్‌చారి

మణికొండ, జనవరి 8: ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని నార్సింగి మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావు అన్నారు. బృందావన్ కాలనీలో సుమారు 32 లక్షల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.